క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే శ్రీదేవి ప్రచారం

తుగ్గలి: ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి బుధవారం మండల పరిధిలోని రాతన, రామాపురం, ఉప్పర్లపల్లి, జి.ఎర్రగుడి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించ నున్నట్లు వైఎస్సార్‌సీపీ, సచివాలయ మండల అధ్యక్షులు జిట్టా నాగేష్ యాదవ్, హనుమంతు తెలిపారు. పార్టీ శ్రేణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ముగిసిన హోం ఓటింగ్

తుగ్గలి: మండలంలో హోం ఓటింగ్ ముగిసింది. మండలంలో గుర్తించిన హోం ఓటింగ్‌కు 24 మంది వయో వృద్ధులు, దివ్యాంగులను గుర్తించారు. మొదటి రోజు 15 ఓటు హక్కు వినియోగించుకోగా రెండోరోజు మంగళవారం 9 మంది ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకున్నట్లు ఎన్నికల సెక్టోరియల్ అధికారి పవన్‌కుమార్ తెలిపారు.

వెల్దుర్తి(కృష్ణగిరి): వెల్దుర్తి మండలంలో హోమ్ ఓటింగ్ మంగళవారం ముగిసింది. 12 మంది దరఖాస్తు చేసుకోగా సెక్టోరియల్ ఆఫీసర్ రవి నాయక్ ఆధ్వర్యంలో ఎన్నికల అధికారులు బీఎల్‌ఓలు, బీఎల్‌ఏల సమక్షంలో ఓటింగ్ ముగించారు. సోమవారం 8 మంది మంది హోమ్ ఓటింగ్ ఉపయోగించుకోగా, మంగళవారం నలుగురు ఉపయోగించుకున్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్త మృతి



ఎల్లకృష్ణ మృతదేహానికి నివాళి అర్పిస్తున్న కంగాటి శ్రీదేవి

వెల్దుర్తి(కృష్ణగిరి): మండల కేంద్రానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఎల్లకృష్ణ అలియాస్ ఏసు(46) అనారోగ్యంతో మృతిచెందాడు. కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధ పడుతుండటంతో కుటుంబ సభ్యులు మూడు రోజుల క్రితం కర్నూలు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతు సోమవారం రాత్రి మృతి చెందాడు. మంగళవారం మృతదేహాన్ని వెల్దుర్తి స్వగృహానికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి మృతుని స్వగృహానికి కంగాటి రామ్మోహన్ రెడ్డి, బొమ్మన రవిరెడ్డితో కలిసి చేరుకున్నారు. మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మృతుడికి భార్య సుజాత, ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు.

స్కూటర్‌ను ఢీకొన్న కారు

- వైఎస్సార్‌సీపీ నాయకుడికి గాయాలు

ఆస్పరి: మండలంలోని శంకరబండ బస్టాప్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు, మండల సొసైటీ మాజీ చైర్మన్ కేశవరెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. సీఐ హనుమంతప్ప, కుటుంబ సభ్యులు చెప్పిన మేరకు ఆస్పరికి చెందిన కేశవరెడ్డి ఆస్పరి నుంచి స్కూటర్‌పై ఆదోనికి వెళ్తుండగా శంకరబడ బస్టాప్ వద్ద ఆస్పరి నుంచి ఆదోనికి వెళ్తున్న కారు వెనుక నుంచి ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అతడిని కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు తరలించారు. భార్య శ్రీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

కొనసాగిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

పత్తికొండ రూరల్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌లో మంగళవారం 874 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారిణి నీలపు రామలక్ష్మి తెలిపారు. అలాగే హోం ఓటింగ్‌లో భాగంగా 41 మంది వయోవృద్ధులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవు



అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ పెద్దయ్యనాయుడు

హొళగుంద: మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్‌ఐ పెద్దయ్య నాయుడు హెచ్చరించారు. గతంలో మద్యం విక్రయిస్తూ పట్టుబడిన వారికి మంగళవారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అవగాహన కల్పించారు. కర్ణాటక మద్యం రవాణా చేస్తూ, గ్రామాల్లో విక్రయిస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తప్పన్నారు. పాత కేసులో ఉన్న వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

ఆస్తమా అంటు వ్యాధి కాదు

కర్నూలు(హాస్పిటల్): ఆస్తమా అంటు వ్యాధి కాదని, వంశపారంపర్యంగా వస్తుందని ఊపిరితిత్తుల నిపుణులు డాక్టర్ జి. కుళ్లాయప్ప చెప్పారు. ప్రపంచ ఆస్తమా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆయన తన క్లినిక్‌లో ఉచిత వైద్యశిబిరం, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్తమా జబ్బుతో ఊపిరితిత్తుల శ్వాసనాళాలు సంకోచం చెంది, గాలి పోవడానికి ఆటంకం ఏర్పడుతుందన్నారు. దీంతో కావాల్సినంత ప్రాణవాయువు ఊపిరితిత్తులకు చేరుకోలేదన్నారు.

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

- వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినే విరూపాక్షి

హొళగుంద: తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఆలూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినే విరూపాక్షి అన్నారు. మంగళవారం జేసీఎస్ జిల్లా కో ఆర్డినేటర్ తెర్నేకల్లు సురేంద్రరెడ్డి, బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ శశికళ కృష్ణమోహన్, మాజీ ఎమ్మెల్సీ మసాల పద్మజతో కలిసి నెరణికి, హెబ్బటం, వందవాగిలి, గజ్జహళ్లి, హొళగుందలో ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో విరూపాక్షి మాట్లాడుతూ ఎన్నికల ముందు వందల్లో హామీలిచ్చి ఆ తరువాత మాటమార్చే చంద్రబాబునాయుడును ప్రజలు నమ్మడం లేదన్నారు. సూపర్ సిక్స్ పేరుతో ఆచరణకు సాధ్యం కాని హామీలను ఇస్తూ జనం చెవిల్లో పూలు పెట్టేందుకు వస్తున్న చంద్రబాబును నమ్మవద్దని తర్వాత బాధపడాల్సి వస్తుందని ప్రజలకు సూచించారు. దేవరగట్టుకు రోడ్డు ఏర్పాటుతో పాటు వేదావతి రిజర్వాయర్ నిర్మాణం, గ్రామాల్లో తాగునీరు, సీసీ రోడ్లు ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు. జగనన్న పాలనలో కుల, మత, రాజకీయాలకు తావులేకుండా అర్హులైన ప్రతిఒక్కరికీ పథకాలు అందాయన్నారు. ఇవి ఇలాగే కొనసాగాలంటే బాగా ఆలోచించి ఓటేయాలని ప్రజలను కోరారు.

టీడీపీని వీడిన 200 కుటుంబాలు..

హెబ్బటం గ్రామానికి చెందిన 200 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వైస్ సర్పంచ్ హెబ్బటం సవారప్పతో పాటు పలువురికి వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినే విరూపాక్షి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ప్రతి ఇంటికి మేలు చేసిన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవడానికి ప్రతికార్యకర్త సైనికుల్లా పనిచేయాలని విరూపాక్షి సూచించారు. అలాగే హొళగుందలో టీడీపీకి చెందిన బాషా ఆధ్వర్యంలో మరో వంద కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ షఫివుల్లా, నాయకులు నాగభూషణరెడ్డి, శ్రీనివాసరెడ్డి, శేషప్ప, మల్లికార్జున, ఉరుకుందప్ప, ఎస్కే గిరి, ప్రహ్లాదరెడ్డి, వెంకటరెడ్డి, కెంచప్ప, హనుమప్ప, మల్లయ్య, పంపాపతి, రామకృష్ణ, దర్గన్న, మౌనేష్, రవి, ఆనందగిరి పాల్గొన్నారు.



హొళగుంద బస్టాండ్‌లో భారీగా తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలు



మాట్లాడుతున్న విరూపాక్షి. పక్కన తెర్నేకల్లు సురేంద్రరెడ్డి

టీడీపీ కుట్రలను ఓటుతో తిప్పి కొట్టాలి



మరకట్టు గ్రామంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆలూరు: టీడీపీ కుట్రలను తిప్పికొట్టాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు వైకుంఠం మల్లికార్జున చౌదరి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ మసాల పద్మజ, ఆలూరు సింగిల్ విండో మాజీ చైర్ పర్సన్ సౌమ్యారెడ్డి ప్రజలకు సూచించారు. మంగళవారం వారు ఆలూరు మండలం మరకట్టు, మొలగవెల్లి, పెద్దహోతూరు, కమ్మరచేడు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటా పంచుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఈనెల 13న రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి కర్నూలు ఎంపీగా బీవై రామయ్యను, ఆలూరు ఎమ్మెల్యేగా బుసినే విరూపాక్షిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో పార్టీ మండల కన్వీనర్ చిన్న ఈరన్న, నాయకులు మల్లికార్జునరెడ్డి, శ్రీరాములు తదితరులు ఉన్నారు.

తొగలుగల్లులో..

ఆస్పరి: మండలంలోని తొగలుగల్లు గ్రామంలో మంగళవారం వైఎస్సార్‌సీపీ కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి బీవై రామయ్య, ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినె విరూపాక్షికి ఓటు వేయాలని ఆ పార్టీ నాయకుల లక్ష్మన్న, సుదర్శన్, నరసింహులు, ఎర్రప్ప, రాఘవేంద్ర కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన పథకాలు వివరిస్తూ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. ఈవీఎంలపై కూడా ఓటర్లకు అవగాహన కల్పించారు.

చిప్పగిరి: వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినే విరూపాక్షికి మద్దతుగా ఆ పార్టీ నాయకులు మంగళవారం నగరడోణ, బెల్డోణ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి విరూపాక్షికి ఓటు వేయాలని కోరుతూ కర పత్రాలను పంపిణీ చేశారు. నాయకులు మారయ్య, సత్తి రెడ్డి, రామాంజనమ్మ, ప్రేమ్‌కుమార్, నరేంద్ర పాల్గొన్నారు.

హాలహర్వి: మండలంలోని గూళ్యం, నిట్రవట్టి గ్రామాల్లో ఎంపీటీసీలు మల్లికార్జున, గోపాల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి విరూపాక్షిని గెలిపించాలని వారు కోరారు. మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈవీఎం మిషన్‌లో ఫ్యాన్ గుర్తును చూపుతూ ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, ఉచ్చీరప్ప, మల్లి, ఉసేని, జనార్దన్ పాల్గొన్నారు.



గూళ్యంలో ఓటు వేయాలని కోరుతున్న నాయకులు



పెద్దహుల్తి గ్రామంలో రోడ్‌షోకు తరలివచ్చిన గ్రామస్తులు

జగనన్న ప్రభుత్వాన్ని ఆదరించండి

- వైఎస్సార్‌సీపీ పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థి కంగాటి శ్రీదేవి
- మూడు గ్రామాల్లో రోడ్‌షోకు అపూర్వ స్పందన

పత్తికొండ రూరల్: జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని వైఎస్సార్‌సీపీ పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థి కంగాటి శ్రీదేవి ప్రజలను కోరారు. మండల పరిధిలోని చిన్నహుల్తి, పెద్దహుల్తి, హోసూరు గ్రామాల్లో మంగళవారం రోడ్‌షో నిర్వహించారు. ప్రతి గ్రామంలోనూ అపూర్వ స్పందన లభించింది. ఆయా గ్రామాల్లో ఆమె ప్రజలనుదేశించి మాట్లాడారు. ప్రజలు, రైతన్నల సమస్యలను గ్రామాల్లోనే పరిష్కరించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి సచివాలయాలు, ఆర్‌బీకేలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మన బడినాడు–నేడుతో ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చామన్నారు. సీసీ రోడ్లు, తాగునీరు శాశ్వత పరిష్కారానికి కృషి చేశామన్నారు. గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించిన మీ ఆడబిడ్డను మరోసారి ఆశీర్వదించి గతంలో కంటే అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బీవై రామయ్యను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రదీప్‌రెడ్డి, మండల కన్వీనర్ నాగరాజు, చిన్నహుల్తి సర్పంచు కేశవరెడ్డి, పెద్దహుల్తి సర్పంచు విజయలక్ష్మి, నాయకులు నాగరాజు, బనగాని శ్రీనివాసులు, బళ్లారి మోహన్‌క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



చిన్నహుల్తిలో రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

సేవాదళ్ సభ్యులతో ఆత్మీయ సమావేశం

పోచిమిరెడ్డి సేవాదళ్ సంస్థలో ఉచిత టైలరింగ్ శిక్షణ పొందుతున్న 200 మంది మహిళలతో మంగళవారం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డితో కలిసి సేవాదళ్ మహిళలతో మాట్లాడారు. మళ్లీ జగనన్న ప్రభుత్వాన్ని తెచ్చుకుందామని ఆమె కోరారు.

ఎరుకులచెరువులో టీడీపీకి షాక్

- వైఎస్సార్సీపీలో చేరిన 35 కుటుంబాలు

కృష్ణగిరి: మండల పరిధిలోని ఎరుకులచెరువులో టీడీపీకి భారీ షాక్ తగిలింది. గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు కావలి కృష్ణ, మాజీ ఉప సర్పంచ్ కావలి నరసింహుడు, కురువ శేఖర్, పెద్ద నరసింహుడు, కావలి రాము, మహదేవయ్య, రాజశేఖర్, నారాయణ, కావలి పెద్ద నారాయణ, జటంగి మహేశ్, భోజరాజు, గోరంట్ల వెంకట్రాముడు, నాగేశ్వరరావు, ఎస్సీ కాలనీకి చెందిన మాదిగ పరశురాముడు, చంటి, బండమీది రాజు, బోడెమ్మల ప్రసాద్, భాస్కర్, మహేశ్, శివ, సుందర్‌రాజు, తప్పటి రామాంజనేయులు తదితర 35 కుటుంబాలు మంగళవారం వైఎస్సార్‌సీపీ ఎరుకుల చెరువు నాయకుడు కావలి ప్రహ్లాద ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. పత్తికొండలో ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌రెడ్డి వీరికి కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి, ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నందున తాము పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బోయ నాగరాజు, కురువ పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకుందాం

కర్నూలు కల్చరల్: ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని రాయలసీమ విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ బి.సుధీర్ ప్రేమ్ కుమార్ సూచించారు. మంగళవారం ఆర్‌యూలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కలిగించారు. ఓటు హక్కుపై అవగాహన కలిగించే బ్యానర్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో పవిత్రమైందన్నారు. దాన్ని సక్రమంగా వినియోగించుకొని ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ పి. నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వర్సిటీ బోధన, బోధనేతర ఉద్యోగులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ వాయిదా

ఆదోని రూరల్: ఈనెల 11వ తేదీన జరగాల్సిన జాతీయ లోక్ అదాలత్‌ను రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల దృష్ట్యా, ఎండ తీవ్రత వల్ల జూన్ నెల 29వ తేదీకి మార్చినట్లు ఆదోని రెండవ అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీమార్గం ద్వారా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న రాజీ కాదగిన క్రిమినల్ కేసులను, సివిల్ కేసులు, మోటార్ వాహన ఆక్సిడెంట్ కేసులను పరిష్కరించుకోవాలని కక్షిదారులకు సూచించారు. రాజీయే రాజమార్గమని, కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని వృథా చేసుకోరాదన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి



మహిళలతో మాట్లాడుతున్న కంగాటి రామ్మోహన్ రెడ్డి

కృష్ణగిరి: వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకట్రామిరెడ్డి, జెడ్పీటీసీ కేఈ సుభాషిణి కోరారు. మంగళవారం వారు మండల పరిధిలోని తాపలకొత్తూరు, పులిచెర్ల, రాగులపాడు, ఆలంకొండ గ్రామాల్లో పార్టీ మండల కన్వీనర్ ఆర్బీ వెంకట్రాముడు, ఎంపీటీసీ మురళీధర్ రెడ్డితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తూ మే 13న ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎంపీగా బీవై రామయ్యను, ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవిని మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మాధవరావు, వెంకటేశ్వరరెడ్డి, చంద్రమోహన్ గౌడ్, సురేశ్, లక్ష్మీకాంతరెడ్డి, భీమిరెడ్డి, సుంకిరెడ్డి, ధనుంజయ, అశోక్‌కుమార్, సురేంద్ర, సుదర్శనాచారి, భిల్లా వెంకటేశ్, మల్లికార్జున, జయరాంరెడ్డి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి

వెల్దుర్తి(కృష్ణగిరి): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు కంగాటి రామ్మోహన్ రెడ్డి కోరారు. మంగళవారం వెల్దుర్తి మండలం గుంటుపల్లె, కొసనాపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మే 13న ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎంపీగా బీవై రామయ్యను, ఎమ్మెల్యేగా శ్రీదేవిని గెలిపించాలని కోరారు. నాయకులు జనార్ధనరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సుంకన్న, వెంకటేశ్, సురేంద్ర, వెంకటేశ్వర్లు, నబి, చక్రపాణిరెడ్డి, ప్రకాశ్ రెడ్డి, విక్రంసింహా రెడ్డి పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

మద్దికెర: సంక్షేమం, అభివృద్ధి కోసం రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి, ఎంపీ అభ్యర్థి బీవై రామయ్యను గెలిపించాలని జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లోకిరెడ్డి, తేజస్విణి కోరారు. మంగళవారం మండల పరిధిలోని హంప గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బషీర్, వెంకట్రామిరెడ్డి, హరి తదితరులు పాల్గొన్నారు.



హంపలో సంక్షేమ పథకాలు గురించి వివరిస్తున్న నాయకులు



పెరవలిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పెరవలి గ్రామంలో..

మండల పరిధిలోని పెరవలి గ్రామంలో సర్పంచ్ మల్లికార్జున, వైఎస్సార్‌సీపీ నాయకులు వంశీధర్‌రెడ్డి, రామలింగారెడ్డి, గోపాల్ తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవిని, ఎంపీగా బీవై రామయ్యను గెలిపించాలని కోరారు. జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. మేనిఫెస్టో ప్రతులు పంపిణీ చేశారు.

శ్రీదేవికి మద్దతుగా..

తుగ్గలి: వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ మంగళవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌రెడ్డి, ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కోడలు రమ్యరెడ్డి, పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తుగ్గలిలో ప్రదీప్‌రెడ్డి, ఎల్లమ్మగుట్ట తండా, రోళ్లపాడు, రోళ్లపాడుతండా, లంకాయపల్లి, ఉసేనాపురం, కడమకుంట్లలో రమ్య ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా చేసిన మేలును వివరించారు. మీ ఇంట్లో మేలు జరిగి ఉంటే ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి ఎమ్మెల్యేగా శ్రీదేవిని, ఎంపీగా బీవై రామయ్యను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్, పార్టీ సేవాదల్ కార్యదర్శి మోహన్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ అమరనాథరెడ్డి, హనుమంతరెడ్డి, చంద్రశేఖరరెడ్డి, మాజీ సర్పంచ్ సునీత, ఎంపీటీసీ సభ్యురాలు లక్ష్మిదేవి, బాబునాయక్, రామాంజనేయులు పాల్గొన్నారు.



తుగ్గలిలో బ్యాలెట్‌పై అవగాహన కల్పిస్తున్న చెరుకులపాడు ప్రదీప్‌రెడ్డి




కడమకుంట్లలో రమ్యరెడ్డిని సన్మానిస్తున్న మహిళలు

ఆలూరు నియోజకవర్గ ఓటర్లు 2,58,997

- కొత్తగా పెరిగిన ఓటర్లు 2,469

ఆలూరు/రూరల్: 2024 సార్వత్రిక సమరానికి సన్నద్ధం చేస్తూ ఎన్నికల సంఘం ఓటర్ల తుది జాబితాను విడుదల చేసింది. నియోజకవర్గంలోని 294 పోలింగ్ కేంద్రాల్లో 2,58,669 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో పురుషులు 1,30,083 మంది, మహిళలు 1,28,861 మంది, ఇతరులు 53 మంది ఉన్నారు.



చేర్పులు, మార్పులతో..

కొత్తగా ఓటర్ల నమోదు మార్పులు, చేర్పుల్లో భాగంగా ఎన్నికల కమిషన్ గత ఏడాది ఏప్రిల్ 15 నుంచి స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 చేపట్టింది. అక్టోబరు 28న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసింది. అప్పటికి నియోజకవర్గంలో 2,49,523 మంది ఓటర్లు ఉన్నారు. జనవరి 5న ఓటరు తుది జాబితా ప్రచురించాల్సి ఉండగా ఎన్నికల ఏడాది కావడంతో కొత్తగా ఓటరు నమోదుకు జనవరి 12 వరకు ఈసీ గడువు పొడిగిస్తూ వచ్చింది. ఈ ఏడాది మార్చి 15న విడుదల చేసిన జాబితాలో 2,56,528 మంది ఓటర్లు నమోదై ఉన్నారు.

మరో అవకాశంతో పెరిగిన ఓటర్లు

ఎన్నికల దృష్ట్యా 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్న లక్ష్యంతో ఈసీ నామినేషన్ ప్రక్రియ వరకు కొత్త ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులు చేసింది. తాజాగా విడుదల చేసిన జాబితాలో మార్చి నుంచి ఇప్పటి వరకు కొత్తగా 2,469 మంది పెరిగినట్లు అధికారులు వెల్లడించారు.

పోలింగ్ కేంద్రాల వివరాలు..

ఆలూరు నియోజకవర్గంలో మొత్తం 294 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో ఆలూరు మండలంలో 47, ఆస్పరి 65, చిప్పగిరి 29, దేవనకొండ 62, హాలహర్వి 44, హొళగుంద మండలంలో 47 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

నియోజకవర్గంలో మండలాల వారీగా ఓటర్లు

మండలం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
ఆలూరు	21,754	22,022	15	43,791
ఆస్పరి	26,723	26,094	4	52,821
చిప్పగిరి	12,354	12,413	5	24,772
దేవనకొండ	29,719	28,638	2	58,359
హాలహర్వి	17,944	18,352	11	36,307
హొళగుంద	21,589	21,342	16	42,947
మొత్తం	1,30,083	128,861	53	2,58,997

వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్త పడాలి

కర్నూలు(హాస్పిటల్): వేసవి ఉష్ణోగ్రతలు, ఉక్క పోత అధికంగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు వడదెబ్బకు, డీ హైడ్రేషన్‌కు గురిగాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్‌ఈఈఓ శ్రీనివాసులు చెప్పారు. మంగళవారం స్థానిక సుబేదారు వీధిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వడదెబ్బకు గురిగాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఈఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ వడదెబ్బ లక్షణాలు, చికిత్స, నివారణ చర్యల గురించి ప్రజలకు వివరించారు. వడదెబ్బకు గురైన వారిని త్వరగా నీడగల ప్రదేశానికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయాలన్నారు. అనంతరం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యం చేయించా లని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ డెమో చంద్రశేఖర్‌రెడ్డి, ఆశా కార్యకర్తలు అరుణ, జ్యోతి, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

10 నుంచి ఇస్కాన్‌లో చందన యాత్ర

కర్నూలు కల్చరల్: ఇస్కాన్ ఆధ్వర్యంలో స్థానిక భగీరథ కాంప్లెక్స్‌లోని పూరి జగన్నాథ మందిరంలో ఈనెల 10 నుంచి 30వ తేదీ వరకు శ్రీ జగన్నాథుని చందన యాత్ర మహోత్సవాలు -2024ను నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ బాధ్యులు రఘునందన సేవక్ ప్రభు తెలిపారు. పరమ పవిత్రమైన వైశాఖ మాసంలో సమస్త మానవాళికి శుభాన్ని కలగజేయటం కోసం శ్రీ జగన్నాథ స్వామివారికి వైశాఖ శుద్ధ తదియ (అక్షయ తృతీయ)నుంచి 21 రోజుల పాటు ఇస్కాన్‌లో విశేష ఉత్సవాలు జరుగుతాయని పేర్కొన్నారు.

సృజనాత్మకతకు వేదికగా సమ్మర్ క్యాంప్

కర్నూలు కల్చరల్: సమ్మర్ క్యాంప్ సృజనాత్మకతకు వేదికగా నిలుస్తుందని గ్రంథాలయ సంస్థ డిప్యూటీ లైబ్రేరియన్ పెద్దక్క అన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థలో గత నెల 29న వేసవి వి జ్ఞాన శిబిరం ప్రారంభమైంది. జూన్ 7వ తేదీ వ రకు ఈ క్యాంప్ జరుగనుంది. ఈ నేపథ్యంలో పెద్దక్క మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్‌లో బుక్ రీ డింగ్, స్టోరీ టెల్లింగ్, ఇంగ్లీష్ గ్రామర్, డ్రాయింగ్, గేమ్స్ ఈజీ మెథడ్ మ్యాథ్స్ అంశాల్లో శిక్షణ ఇస్తున్నామన్నారు.5 నుంచి 10సంవత్సరాల వయసు విద్యార్థులు క్యాంప్‌లో పాల్గొనవచ్చన్నారు.